మద్యం పై యుద్ధం

విశాలాంధ్ర-డోన్ : విజయవాడలో జరిగే 31న మద్యంపై జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య నాయకురాళ్ళు అన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మండల కార్యదర్శి లక్ష్మీదేవి, షమీం బేగం, మహిళా సమాఖ్య నాయకురాలు హసీనా మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం ఏరులైపారి నందున 70% కుటుంబాలు తీవ్ర దుర్భిక్షం పాలయ్యారన్నారు. మద్యంపై యుద్ధం కొనసాగింపుగా సమాజంలో హింసతో పాటు నేరప్రవృత్తి పెరుగుతోందన్నారు. దీనికి కారణం మద్యం ఏరులై పారుతోందని,కుటుంబంలో మహిళలు అనేక అనర్థాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్య నిషేధం కోసం నినదిస్తున్నారన్నారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే మద్యాన్ని నిషేధిస్తామని నమ్మబలికి ఓట్లు గడించి గద్దెనెక్కిన ప్రభుత్వాలు, ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసిన చందంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి ప్రధాన ఆదాయ వనరుగా చూసి,నియంత్రణకు ఆచరణలో చిత్తశుద్ధి లేదన్నారు.కావునా మహిళలు అధిక సంఖ్యలో హాజరై మహాధర్నా ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు దేవమణి,ప్రమీల,మాధవి, షబానా, అమృత రెడ్డి, కరీమును, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ పరిశ్రమ యాజమాన్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



విశాలాంధ్ర - బనగానపల్లె : మైనింగ్ పరిశ్రమల యాజమాన్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డిఆర్ఓ పుల్లయ్య సూచించారు. మండల పరిధి లోని వెంకటాపురం గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 94 లో 4.8 హెక్టార్ల లీజుకు పారిశ్రామిక వేత్త ఎస్ వెంకట్ రామి రెడ్డి లైన్ స్టోన్ పౌడర్ ఉత్పత్తి కొరకు దరఖాస్తు చేసుకోగా డిఆర్ఓ పుల్లయ్య, కాలుష్యం నియంత్రణ మండలి అధికారిముని ప్రసాద్ పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ మైనింగ్ పరిశ్రమ యాజమా నులు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పారిశ్రామికవేత్త ఎస్ వెంకట్రామిరెడ్డి, గుండం నాగేశ్వర్ రెడ్డి, గడ్డం పెద్ద నాగేశ్వర్ రెడ్డి,సురేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

100 కుటుంబాలు టీడీపీ వీడి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు టౌన్ ముస్లిం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ షేక్షావలి ఆధ్వర్యంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో సుమారు 100 కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీ లో చేరారు.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వారికి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వైసీపీలో చేరిన టిడిపి కార్యకర్తలు వంశీ, టాగూర్, సుమంత్, ఉపేంద్ర, విజయ్,భరత్,ఈశ్వర్,బషీర్, ముస్తాక్, అజయ్, రహిం, బాషా, పండు, మొహమ్మద్, బాబుల్,వలి,రషీద్,షఫీ, అరిఫ్ జిలానీ, షబ్బీర్, మాక్బుల్, మన్సూర్, ఖజమియా, ముజిబ్, అల్లిసాహెబ్,సుమంత్, మెహఫూజ్, సుల్తాన్ మొత్తం 100 కుటుంబాలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ని చూసి ఆకర్షితులై వైసిపి లో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్,మాజీ కోఆప్షన్ సభ్యులు జబ్బార్, కౌన్సిలర్ నాయబ్, శాలి భాష, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభావతి మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలం లోని ముత్యాలపాడు గ్రామం లోని ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి నాయకులు చిన్న ఓబులేసు సతీమణి ప్రభావతి (30) గుండె పోటుతో మంగళవారం మృతి చెందింది. విష యం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గ్రామానికి చేరుకొని ఆమె మృత దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి, సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సంతాపం తెలిపిన వారిలో మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు శేషురమేష్,రహమాన్,బాబు, సుబ్బరా యుడు, చాంద్ భాష, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు,అంకాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర - బనగానపల్లె : సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపు పెట్టు లాంటిదని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ జనార్దన్ రెడ్డి మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు అన్నారు.అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంది అని అన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోందని,నిజం గెలవాడానికి ఆలస్యం కావచ్చు కానీ కచ్చితంగా గెలుస్తుందని జగన్ రెడ్డి ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు.

దాతల సేవలు మరువలేనివి : ఎంఈఓ శ్రీనాథ్

విశాలాంధ్ర - మిడుతూరు : విద్యార్థుల భవిష్యత్తుకు దాతలు చేస్తున్న కృషి మరువలేనివని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మిడుతూరు లోని భవితా కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు నందికొట్కూరు పల్లె ప్రియాంక సేవా సమితి ఆర్థిక సహకారంతో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఐ) ని ఎంఈఓ శ్రీనాథ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనాథ్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల సంక్షేమానికి, వారి ఉజ్వల భవిష్యత్తుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందజేసి పిల్లలకు కావలసిన వస్తువులను ఉపకరణాలను అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి, సహిత విద్య ఉపాధ్యాయులు షహనాజ్, మియ్యభాషా, ఫిజియోథెరపీ వైద్యులు శ్రీధర్,సిబ్బంది రమాదేవి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాహనాల కండీషన్ సరి చూసుకోవాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్: స్కూల్ బస్సు డ్రైవర్లు బస్సు కండీషన్ సరి చూసుకోవాలని ఆర్టీఓ క్రాంతి కుమార్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా డోన్ లో ఉన్న అన్ని పాఠశాల బస్సుల డ్రైవర్స్ మరియు స్కూల్ యాజమాన్యం కు స్కూల్ బస్సుల నిర్వహణ మరియు రహదారి భద్రత పై అవగాహన కల్పించడమే కాకుండా స్కూల్ బస్ లో ఫిట్నెస్ తీసుకొనే సమయంలో స్కూల్ బస్‌కు ఉండవలసిన భద్రత ప్రమాణాల గురించి వివిధ అంశాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.అతివేగంతో కూడిన ప్రయాణం అత్యంత ప్రమాదక రమని, రోడ్డు నిబంధనలు పాటించడం వలన పలు కుటుంబాలను వారిపై ఆధారపడిన వారి మనుగడకు తోడ్పాటు అందించిన వారమవుతామని అన్నారు. సురక్షిత ప్రయాణంతో మన ప్రాణాలే కాపాడుకున్న వారిమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలను కాపాడినవారమవుతామని క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్ డ్రైవర్స్ మరియు యాజమాన్యం పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా వచ్చిందని సర్పంచ్లు లక్ష్మిదేవి,వైసీపి నాయకులు రాధికలు తెలిపారు. మంగళవారం మండలం లోని శెట్టివీడు పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఫేస్ - 2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ సర్జన్ నాయబ్‌రసూల్,ఎముకలు,కీళ్ళ వ్యాధి నిపుణులు అభిరాజ్,స్థానిక వైద్యులు సుల్తాన కంటి వైద్య సహాయకురాలు సౌజన్యలు ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి ముందులను ఉచితంగా పంపిణీ చేసారు. కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి స్వప్న,ఎంపిహెచ్ఈఓ వెంకటేశ్వర్లు,వైద్య, ఆరోగ్య,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మధ్య ఉన్న నాయకులకే ప్రాధాన్యత

గత ప్రభుత్వాలను.. జగన్ ప్రభుత్వాన్ని బేరీజు వేసుకోండి

రాబోయే రోజుల్లో చంద్రబాబు జైలుకు వెళ్లడం ఖాయం

గంగుల కుటుంబం ఆళ్లగడ్డ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసింది

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రజల్ని నిర్లక్ష్యం చేసి వారి మధ్యలో లేని ప్రజాప్రతి నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పక్కన పెడుతున్నారని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళ వారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ కళాశాల మైదానంలో నూతనం గా నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి రోజా, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు ఆహ్వానించిన గంగుల కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రజలకు సేవలు చేయాలన్న తలంపుతోనే ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్న వారికి మరోసారి అవకాశం ఇస్తున్నారన్నారు. షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో క్రీడాకారుల్లోని ఆణిముత్యాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల్లో ఎదగాలనుకున్న ప్రతి ఒక్కరికి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారని దీని ద్వారా 110 కోట్లతో 15 వేల సచివాలయాల్లో ఈ క్రీడలను నిర్వహించడం జరిగిందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి దగ్గరికే వచ్చి మీకు సర్వీసు అందజేయడం జరుగుతుం దన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వైయస్ జగన్ తోనే సాధ్యమన్నారు.గంగుల కుటుంబం ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ఎమ్మెల్యే గంగుల నానిని మీరు ఆదరించాలన్నారు. ఎన్నికలు వస్తున్నాయని

సంక్రాంతి పండుగకు దూడూ బసవన్నలు వచ్చినట్లు ప్రతిపక్షాల వారు వస్తున్నారని వారు ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన లేదని మీరు వారిని తరిమికొట్టాలని ప్రజలకు సూచించారు. ఇప్పటిదాకా ముగ్గురు కృష్ణులు వచ్చారని, ప్రస్తుతం నాలుగో కృష్ణుడు వస్తున్నారన్నారు. 2014లో చంద్రబా బు గెలవడంతో రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిందన్నారు. బాబు పాలనలో స్కీంలు లేవు కానీ స్కామ్ లు ఉన్నాయన్నారు. చంద్రబాబు అనేక కేసుల్లో ఇరుక్కున్నారని రాబోయే రోజుల్లో చంద్రబాబు జైలుకు వెళ్లడం ఖాయం అన్నారు. ఇలాంటి వ్యక్తికి ఓటు వేయడం వృధా అన్నారు. ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో 20, 30 సంవత్సరాలు మరల అధికారంలోకి ఉండేలా ప్రజలు దీవించాలన్నారు.

అనంతరం షాప్ చైర్మన్, రాష్ట్ర వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ నేను చాలామంది రాజకీయ నాయకులతో తిరిగానని గంగుల కుటుంబంతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడే కుటుంబం గంగుల కుటుంబం అన్నారు. నాతో మాట్లాడేం దుకు జిల్లా రాజకీయ నాయకులు భయపడతారని మీ ఎమ్మెల్యే గంగుల నాని దగ్గర ఎంతో ప్రేమ దొరికిందన్నారు. ఇండోర్ స్టేడియం పూర్తి అయ్యేంత వరకు నిద్రలేని రాత్రులను నాకు ఆయన చూపించారన్నారు. పట్టుబట్టి ఇండోర్ స్టేడియాన్ని రెండు నెలల్లో పూర్తి చేశారన్నారు. 110 కోట్లతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి మేనిఫెస్టోతో ముఖ్యమంత్రి జగన్ మరో పది రోజుల్లో మన ముందుకు వస్తారని మంచి చేసిన వారికి ఓటు వేయాలని ఆయన అన్నారు. చంద్రబాబు గురించి ఆలోచన చేయాల్సిన అవసరమే లేదన్నారు. గంగుల నానిని గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు హబీబుల్లా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, జడ్పిటిసి రాచంరెడ్డి లక్ష్మీదేవి, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఆర్డిఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఎంపీపీలు గజ్జలరాఘవేంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తహసీల్దార్ లు హరినాథరావు, రవీంద్ర ప్రసాద్, ఎంపీడీవోలు మహబూబ్ ఖాన్, సుబ్బారెడ్డి మునిసిపల్ వైస్ చైర్మన్లు నాయబ్ రసూల్,మాదం మరియమ్మ, ఎంవీఎం రాజు, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, ముస్లిం నాయకులు షేక్ ఆజాద్, నజీర్, ఆమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి

అమరవీరులకు, కోవిడ్ అమర వైద్యులకు ఘన నివాళి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిలో భాగంగా జాతీయ అమరవీరుల దినోత్సవం,కోవిడ్ అమర వైద్యుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక కళారాధన, దివ్యాంగుల సంఘం, లయన్స్ క్లబ్ కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరా జుల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతిపిత చిత్రపటా నికి పూలమాలవేసి, కొవ్వొత్తులు వెలిగించి జాతీయ అమరవీరులకు, కోవిడ్ అమర వైద్యులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కశెట్టి చంద్రశేఖర్, ఆంజనేయులు గుప్తా, ఎంపీవి రమణయ్య, సాయి సందీప్,కళారాధన సభ్యులు పాత్రికేయులు పసుపులేటి జనార్ధన్, నటుడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్ లోని గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు భవనాశి మహేష్, మునిసిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ విజయశేఖర్ తో పాటు ఆర్య వైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో.. : బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పూలమాలలు వేసి ఆ మహాత్మానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి చంద్రశేఖర్, గంగాధర్, ఉపేంద్ర, లక్ష్మి రెడ్డి, చల్ల మధు, మహిళా నాయకులు స్వాతి, అరుణ, మధుర, పద్మ, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ మహాత్మానికి నివాళు లర్పించడం జరిగింది.

2 కోట్ల 25లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : అభివృద్ధికి అడ్డా...నంద్యాల గడ్డ అని, నడిగడ్డలో 2 కోట్ల 25లక్షలతో అభివృద్ధి పనులను పూర్తి చేసి నేడు ప్రారంభించి పట్టణ ప్రజలకు అంకితమిచ్చినట్లు ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిశోర్ రెడ్డి పేర్కొన్నా రు. నంద్యాల ఓల్డ్ టౌన్ 2,3,4,5,6 వార్డుల పరిదిలోని నడిగడ్డ నుండి ఆత్మకూరు బస్ స్టాండ్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు సీసీ మెయిన్ రోడ్డును,తాగునీటి పైప్ లైన్ ను మంగళవారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు పాంషావలి, స్థానిక కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్,సమద్‌లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్స్‌లు,కోఆప్షన్‌సభ్యులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సోషల్ మీడియాతో పాటు ప్రచార మధ్యమాలలో ఎన్నో మార్పులు చోటు చేసుకుం టున్నాయని టిడిపి ఐటి శిక్షకులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు డిజిటల్ సిస్టం పై క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి ఇన్చార్జి లకు డిజిటల్ సిస్టం విధానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్నదని, నేడు ఉపయోగపడిన సాంకేతికత మరుసటి రోజుకే భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాను. ఆధునిక సాంకేతిక డిజిటల్ సిస్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అందుకు అనుగుణంగా మారాలన్నారు. సోషల్ మీడియా ప్రభావం ప్రజలపై ఎక్కువగా ఉన్నదని వాటికి అనుగుణంగానే మనం కూడా పోటీ ప్రపంచంలో నిలబడి టిడిపి బలోపేతానికి కృషి చేయాలన్నారు. అవగాహన సదస్సులో టిడిపి క్లస్టర్ ఇన్చార్జీలు మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర రెడ్డి, కోఆర్డినేటర్ కోటపాడు శివరామిరెడ్డి,యూనిట్ ఇన్చార్జీలు గొంగటి హుస్సేన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, నారాయణరెడ్డి, రవి ప్రకాష్,బొట్టు స్వామి,బూత్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

ప్రజలకి కుష్టు వ్యాధి పట్ల అవగాహనుండాలి

విశాలాంధ్ర - అవుకు : కుష్టు వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యమునలు అన్నారు.పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ కుష్టు వ్యాధి పై అవగాహన కలిగి ఉండి వ్యాధి వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగిన న్యాయగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని వాటిని సక్రమంగా క్రమము తప్పకుండా వాడితే కుష్టు వ్యాధి నయమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ వేణుగోపాల్, సచివాలయ పంచాయతీ కార్యదర్శులు హరి,మనోజ్,వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అవుకు : ఫిబ్రవరి 4న విజయవాడలో జరగనున్న గ్రామీణ వైద్యుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సురేష్ బాబు అన్నారు. అవుకు పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల నాయకుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మహాసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామీణ వైద్యుల సంఘాలను ఐక్యత పరిచి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రభుత్వ మరియు ప్రభుతేయతర సంస్థల ద్వారా స్వచ్ఛందంగా ప్రజలకు సేవలు అందించడంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో గ్రామీణ వైద్యులు ముందుంటారని అన్నారు. గ్రామీణ వైద్యుల ఆవశ్యకతను అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువెళ్లి గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఈ మహాసభ ద్వారా క్యాన్సర్ పై గ్రామీణ వైద్యులను చైతన్యపరిచి గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క పౌరుడిని క్యాన్సర్ నుండి కాపాడే విధంగా గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించేలా సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బాలుడు, జిల్లా నాయకులు సుబ్బరాయుడు, మోహన్ జయరాముడు, మండల నాయకులు జిల్లాని, నఫీజ్ సాహెబ్ ,నాగభూషణం, చంద్రశేఖర్, చిన్న, దుర్గ ప్రసాద్, సుభాష్, సత్యనారాయణ రాజు, సుబ్బయ్య, మధు బాబు,రమేష్, మహబూబ్ బాషా, ఓబులేసు, వెంకటేశ్వర్లు, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజకవర్గం పరిధిలోని మిడ్తూరు మండలం పీరుసాహెబ్ పేట గ్రామానికి చెందిన నాగలూటీ మాజీ దండుగల కృష్ణ , వైసిపి నాయకులు మంగళవారం టిడిపి నాయకులు రవీంద్రబాబు, గుండం రమ ణారెడ్డి, బాబుసాహెబ్ ఆధ్వర్యంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భం గా వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. టిడిపిలో చేరిన వారు దండుగల శ్రీకాంత్, సుబ్రహ్మ ణ్యం,లక్ష్మన్న, కృష్ణ, ఎల్లనాగన్న, శివశం కర్, వీరాంజనేయులు, మధుమోహన్, ఎల్లశేఖర్, ఎల్లశివుడు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ ఉన్నారు.

భూమా కిషోర్ రెడ్డి కే మా మద్దతు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికల్లో మా కుటుంబం మద్దతు భూమా కిషోర్ రెడ్డి కే అని భూమా కుటుంబం స్పష్టం చేసింది. మంగళ వారం భూమా కిషోర్ రెడ్డి స్వగృహంలో భూమా కుటుంబ సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ విజయ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో భూమా కిషోర్ రెడ్డి కే తమ పూర్తి మద్దతు ఉంటుందని కుటుంబ సభ్యులంతా కలిసి భూమా కిషోర్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత తీసుకుంటామన్నారు. భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భూమా కుటుంబం ఎలా వెళ్లాలి అని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ ప్రజలకు కూడా కన్ఫ్యూజన్ గా ఉందని రాబోయే ఎన్నికల్లో భూమా కుటుంబం అంతా నా వెంటే ఉంటారని వారి మద్దతు నాకే అని భూమా కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. అఖిలప్రియ వ్యవహార శైలితోనే భూమా కుటుంబం పరువు దిగజారిందని కిషోర్ రెడ్డి ఆరోపించారు. 2019వ సంవత్సరంలో తాను బిజెపిలో చేరేముందు భూమా కుటుంబ సభ్యులతో అందరితో మాట్లాడే చేరానన్నారు. ఆనాటి నుండి ఆళ్లగడ్డ తాలూకాలో బిజెపిని బలోపేతం చేయడం జరిగిందని కార్యకర్తలను బలోపేతం చేసుకున్నామన్నారు. ఫిబ్రవరి 5 లేదా 7వ తేదీ నుండి ఆళ్లగడ్డ నుంచి బిజెపి తరఫున ప్రచారం చేస్తామన్నారు. పొత్తులు అనేది కేంద్ర బిజెపి పార్టీ నిర్ణయం అని వారు మాకు దశ దిశ నిర్దేశం చేశారని అందుకే ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో ఎంపీటీసీలు, సర్పంచ్ లు అలాగే ఆళ్లగడ్డ పట్టణంలో కౌన్సిలర్లను బిజెపి తరఫున పోటీ చేసి గెలిపించుకున్నామని తాలుకాలో బిజెపి బలంగా ఉందని అలాగే భూమా క్యాడర్ కూడా నాకు మద్దతు ఉంటుందన్నారు. భూమా అఖిలప్రియ వెంట క్యాడర్ ఎవరు లేరన్నారు. పొత్తులో భాగంగా తనకు సీటు రాకపోయినా ఆళ్లగడ్డ నుంచి ఇండిపెం డెంట్ గా పోటీ చేస్తానన్నారు. భూమా నాగిరెడ్డి చెల్లెలు దేవి, మహేశ్వరి, వీరభద్ర రెడ్డి, భూమా మహేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ భూమా కిషోర్ రెడ్డి కే మా పూర్తి మద్దతు అన్నారు. ఆయన ఏ పార్టీ నుండి పోటీ చేసిన భూమా కుటుంబం మద్దతు ఉంటుందన్నారు. భూమా కుటుంబ అల్లుడు కాటసాని రఘునాథరెడ్డి తాను పంపిన వీడియోలో మాట్లాడుతూ భూమా కిషోర్ రెడ్డి కి నా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ముగిసిన వైయస్ఆర్ ఆసరా సంబరాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని జై కిసాన్ పార్కు నందు మంగళవారం 8,9,10,11,15,18, 20,21,26,28,29 వార్డుల పరిధిలో మెప్మా వారి ఆధ్వర్యంలో వైయస్ఆర్ ఆసరా సంబరాలు చివరి రోజు ముగింపు సందర్భంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి అర్షపోగు ప్రశాంతి జిల్లా ఎక్జిక్యూటివ్ సభ్యురాలు సులోచనమ్మ కౌన్సిలర్ లు హమీద్ మియ్యా, లాలు ప్రసాద్, రజిని కుమార్ రెడ్డి, మార్కెట్ రాజు, కురువ శ్రీను, వి.ఆర్.శ్రీను, బ్రహ్మయ్య ఆచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా అక్కా చెల్లెమ్మలకు మేలు చేకూరిందని చేయూత, అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన ఇంకా మరేన్నో పథకాల ద్వారా మహిళలకు బాసటగా నిలిచిన ఏకైక సీయం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం పొదుపు సంఘాలకు ఆసరా చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా టి.యం.సి శాంత కుమారి,సి.ఓ అర్చన, వినయ్, కిషోర్, ఆర్పీలు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయం
బుగ్గాని పల్లె (గ్రా), బేతంచెర్ల (మం)
నంద్యాల జిల్లా
eProcurement Tender
NIT NO.COE/537/2022-63 Dt :03/05/2023
దేవాలయ పున : నిర్మాణం కోసం eProcurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు
https : Tender apeprocurement.gov.in
వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు
ధర్మకర్త

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 31, జనవరి 2024

హెబ్బటంలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని హెబ్బటంలో మంగళవారం విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల నల్లనయ్యగారి రాఘవేంద్ర పూరిగుడిసె పూర్తిగా కాలిపోయి బూడిదైంది. బాధితుడు రాఘవేంద్ర మాట్లాడుతూ గుడిసె పూర్తిగా కాలిపోవడంతో కట్టుబట్టలతో భార్య పిల్లలు మిగిలామన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే ప్రజలు మంటలు ఆర్పడానికి ఎంత ప్రయత్నించినా మంటలు ఆరలేదని,అగ్ని ప్రమాదంలో వరి గింజలు, మిరపకాయలు ,బంగారం, వెండి నగదు పూర్తిగా కాలిపోవడంతో దాదాపు 6,00,000 ఆస్తి నష్టం జరిగిందన్నారు .రెవెన్యూ అధికారులు వెంటనే ఆదుకొని ఆర్థిక సహాయం చేయాలని బాధితుడు రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. వీఆర్వో లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల రాఘవేంద్ర గుడిసి కాలిపోయిందని 1,50,000 ఆస్తి నష్టం జరిగిందని అన్నారు .బాధితుడిని ఆదుకోవడానికి విచారించి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అన్నారు.

సమాజ హితం కోరేదే సాహిత్యం

విశాలాంధ్ర - పత్తికొండ : సమాజ హితం కోరేదే సాహిత్యం అని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక శాంతి టాలెంట్ స్కూల్ లో కమలా కళా నికేతన్ సాహితీ సంస్థ స్థాపకులు,ప్రముఖ రచయిత సవ్వప్ప గారి ఈరన్న రచించిన "చీకటి వెలుగులు" అనే పుస్తకాన్ని ఆదోని వన సంరక్షణ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ స్వామి ఆవిష్కరించారు. సభను శాంతి టాలెంట్ స్కూల్ ప్రధానో పాధ్యాయు రాలు విజయ లక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిం చారు. డాక్టర్ లక్ష్మణ స్వామి పుస్తకాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజం హితం కోరేదే సాహిత్యం అని,సామాజిక రుగ్మతలను ఎత్తి చూపే రచనలు రచించాలని కవులకు సూచించారు.అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగస్థల నటులు రామకృష్ణా రెడ్డి,వెంకటేశ్వర్లు,రంగన్న , ఉపాధ్యాయులు నాగరాజు, రహంతుల్లా,హమీద్,ఈశ్వరి,విజయభారతి, మహబూబి,శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పైప్ లైన్ నిర్మాణ అనుమతికి కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా పారిశ్రామిక హబ్ నీటి సరఫరా కోసం యన్.యచ్. 340సి వెంట పైప్ లైన్ నిర్మాణం చేయుటకు కొరకు కావాల్సిన అనుమతులకు సంబంధించి ఉన్నత అధికారులకు నివేదికలు పంపుటకు గాను గార్గేయపురం గ్రామం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు మెగా పారిశ్రామిక హబ్ నీటి సరఫరా కోసం పైప్ లైన్ వేయడం జరుగుతుందని అందులో భాగంగా నందికొట్కూరు నుండి గార్గేయపురం వరకు వేయాల్సిన పైప్ లైన్ కి సంబంధించి యన్.యచ్.340సి వారు అనుమతులు ఇవ్వాల్సి ఉండగా అందుకు సంబందించిన నివేదికలను పరిశీలించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి అనుమతులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామిక శాఖ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ , ఎన్హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ కి చిక్కిన హెచ్ కైరవాడి వీఆర్వో

విశాలాంధ్ర - గోనెగండ్ల : ఏసీబీ వలలో వీఆర్వో రామకృష్ణ, వీఆర్ఏ మల్లేష్ చిక్కిన్నట్లు ఏసీబీ డీఎస్పీ వెంకట్రాది, ఏసీబీ సీఐ తేజేశ్వర్ మాట్లాడుతూ బోయ మద్దయ్య కూమారులు నల్లబోతుల రంగ స్వామి, బోయ హనుమంతు, బోయ శివశర్మ,బోయ విష్ణు,బోయ మహేష్ ఫిర్యాదు మేరకు హెచ్ కైరవాడి గ్రామంలో సర్వే నెంబర్ 239/2,240/5,242,లో 9.45 ఎకరాల పోలం ఉంది సదరు పోలంను ఆన్ లైన్ లో ఎక్కించాలి, పట్టాదారు పాస్ బుక్ లు తెప్పించటకు గాను వీఆర్వో రామకృష్ణ రూ.10000/-లచ్చం డబ్బులు, తలారి మల్లేష్ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.అలాగే అనధికారికంగా వీఆర్వో రామకృష్ణ తనిఖీ చేయగా రూ.8750/-, వీఆర్ఏ మల్లేష్ రూ. 26430/డబ్బు లు దొరికిన్నావి.ఈ డబ్బులు ఎక్కడ నుంచి వచ్చిన్నాయ అడగా వీరు సమాధానం ఇవ్వలేదు. విఆర్ఓ, తలారి, తహశీల్దార్ ను విచారిస్తున్నాము. ఇందులో ఎవరు పాత్ర ఉందో పూర్తిగా విచారించి తగ్గిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంత్రి జయరాం మీడియా ముందుకు వచ్చి నిజాలు వెళ్ళడించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తనపై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మీడియా ముందు వెళ్ళడించాలని టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు బీటీ నాయుడు కోరారు. మంగళవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గుమ్మనూరు జయరాం ఆలూరు జడ్పీటీసీగా టీడీపీ నుండి గెలిచి రాజకీయ ప్రవేశం చేశారన్నారు. టీడీపీ, చంద్రబాబు నాయుడులు ఆయనకు ఎంతో గౌరవం ఇచ్చిందన్నారు. జయరాం వైసీపీలో చేరిన తరువాత ఆయనకు వైసీపీ ఆలోచన విధానాలు వచ్చాయని ఆరోపించారు. 2006లో బెంగుళూరుకు చెందిన ఇథినా కంపెనీ ఆలూరు నియోజకవర్గం ఆస్పరిలో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చెందిన సుమారు 443 ఎకరాల భూమిని కేవలం ఎకరా రూ 52వేల రూపాయలకు కొనుగోలు చేసిందన్నారు. భూములు ఇచ్చిన ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నాడు హామీ ఇచ్చారన్నారు. కానీ కంపెనీ ఇంత వరకు ఇండస్ట్రీ ఏర్పాటు చేయలేదన్నారు. ఆ భూములను గుమ్మనూరు కుటుంబ సభ్యులు ఎకరా 1లక్షా 45వేల రూపాయల ప్రకారం సుమారు 150 ఎకరాలు కొనుగోలు చేసిందన్నారు. ఈవిషయంలో అప్పుడు పెద్దఎత్తున మంత్రి కుటుంబ సభ్యులపై ఆరోపణలు వచ్చాయన్నారు. గుమ్మనూరు అక్రమ సంపాదన ద్వారానే కొనుగోల చేశారని నాడు అన్ని పార్టీలు ఆందోళనలు కూడా చేశాయన్నారు. దీనిపై ఈడీ గుమ్మనూరు కుటుంబ సభ్యులకు నోటీలు కూడా ఇచ్చిందన్నారు. మంత్రిపై భూములు, మద్యం , బెంజీ మంత్రి అంటూ అనేక ఆరోపణలు వచ్చిన స్పందించని సీఎం ఇప్పుడు అవినీతి పరుడని టిక్కెట్ ఇవ్వకుండా ఎంపీకి పంపించడంపై మంచిది కాదన్నారు.కర్నూలు ఎంపీ సంజీవకుమార్‌ను కూడా అవమానించారన్నారు. 5 సంవత్సరాల్లో కనీసం సీఎం ఎంపీకి అపాయింట్ మెంట్ ఇవ్వలేదని ఆవేధన చెందినట్లు ఆయన తెలిపారు.జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనారిటీలకు చెందిన వారికి మాత్రమే టిక్కెట్ ఇవ్వకుండా లేక మరోచోటికి పంపిస్తూ ఉన్నారని ఆరోపించారు. మంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణలలో ముఖ్యమంత్రి వాటా ఎంతో మంత్రి మీడియా ముందుకు వచ్చి బహిర్గతం చేయాలని బీటీ నాయుడు డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రికి వాటా అందనంతుకే సీటు ఇవ్వలేదనే ఆరోపణలు ఉన్నాయన్నారు. బీసీ అయిన జయరాంను జగన్ బలిపశువును చేశారని ఆరోపించారు. 2024 ఎన్నికలో ఈ ఘరానా దొంగ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించి ఇంటికి పంపించాలన్నారు. జగన్ మేకతోలు కప్పుకున్న తోడేలని అభివర్ణించారు. ఈ సమావేశంలో కోడుమూరు ఇన్‌చార్జి ఆకేపోగు ప్రభాకర్, టీడీపీ లీగల్ కన్వీనర్ జగదీష్, టీఎన్‌టీయూసీ నాయకులు అశోక్‌కుమార్, జేమ్స్, అబ్బాస్, భట్టు, సత్రం రామకృష్ణ, ముంతాజ్‌బేగం తదితరులు ఉన్నారు.

ఎంఈవో వినోద్ కుమార్ పై విచారణ

విశాలాంధ్ర - గోనెగండ్ల : గతంలో పనిచేసిన ఎంఈవో వినోద్ కుమార్ పై అవినీతి ఆరోపణలు రావడంతో ఈ రోజు విచారణ వచ్చామని ఆదోని డిప్యూటీ డీఈవో వెంకటనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్య బోధనలు కూడా విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను, పరిశీలించారు.అలాగే మధ్యాహ్న భోజనాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.భోజనం బాగుందా అని విద్యార్థినులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆదోని డిప్యూటీ డీఈవో వెంకటనారాయణ రెడ్డి విలేఖరుల మాట్లాడుతూ ఎంఈవో వినోద్ కుమార్ గతం లో 1,91వేలు జగనన్న కానుక కీట్లు స్కూల్ లకు పంపిణీ చేసేటప్పుడు అవినీతికి పాల్పడినట్లు విద్యార్థి సంఘం నాయకులు ఫిర్యాదు రావడం విచారణ చేపట్టామని తెలిపారు.పూర్తిగా విచారించి ఉన్నతాధికారుల దృష్టికి రిపోర్ట్ ను పంపిస్తామని తెలిపారు.అలాగే మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం బాగుంది అని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈయన వెంట ఎమ్మిగనూరు ఎంఈవో శ్రీనివాసులు,గోనెగండ్ల ఎంఈవోలు ఎం నీలకంఠ,పి రామాంజినేయులు,లు పాల్గొన్నారు.

అధికార పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నా నెరవాడ ప్రజలు

విశాలాంధ్ర - కల్లూరు : మండల పరిధిలోని నెరవాడ గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు గ్రామ ప్రజలు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల నాలుగో తారీఖున గ్రామంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేసి పాణ్యం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. అధికార పార్టీలో సేవలను గుర్తించడం లేదని కేవలం మాయమాటలు చెప్పి పబ్బం కడుపుకునే వారికే వత్తాసు పలుకుతూ సీనియర్ నాయకులను విస్మరించి తీవ్ర అన్యాయం చేస్తున్నారని అసంతృప్తితోనే పార్టీలో ఇమడలేక మరో పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారన్నారు.

నూతన భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల కేంద్రమైన పట్టణంలో నూతనంగా 2వ వార్డులో రూ.43.60లక్షలతో పూర్తి చేసిన సచివాలయం-2, 15వ వార్డులో వీరన్నగట్టు కొండ సమీపంలో రూ.20.80 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్-3, కర్నూలు రోడ్డులో సొసైటీ పక్కన రూ.18లక్షలతో గ్రంధాలయ నూతన భవనాలను మంగళవారం పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యేకె.శ్రీదేవి, గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసిసుంకన్న గ్రంథాలయ అధికారిని కవితాబాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అల్లుగుండు శ్రీరామ్ రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, బోయిని పల్లె అశోక్ రెడ్డి, పట్టణ కన్వీనర్ వెంకట్ నాయుడు ,గట్టు ఆరిఫ్ ,గ్రంధాలయ జిల్లా అధికారులు, పంచాయితీరాజ్ మండల అధికారులు, వైసీపీ నాయకులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆదోని సబ్ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్గా ఎరుకలి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు రవికుమార్ ని ప్రభుత్వం నియమించిన శుభ సందర్భంగా మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను మర్యాద పూర్వకంగా ఎరుకలి కులస్తులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్టి కోటలో రవికుమార్ కు రావడంతో ఎరుకలి కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం అమలు చేసే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు కోసం కృషి చేస్తానన్నారు.గిరిజన ఎరుకల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశలో పోరాడుతాం అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అరికట్టాలని కోరారు.

కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడండి

విశాలాంధ్ర - ఆదోని : పట్టణంలోని 5,6,7వ వార్డులలో కుక్కల బెడద అధికంగా వుందని కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని వైస్ చైర్మన్ మహ్మద్ గౌస్, 5వ వార్డు కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం స్థానిక కౌన్సిల్ సమావేశ భవనంలో చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన 25 అంశాలతో కూడిన టేబుల్ అజెండాతో పాటు 36 అంశాలతో కూడిన సాధారణ సమావేశం జరిగింది. పట్టణంలో రిపబ్లిక్‌డే రోజున ఎక్కడ బడితే అక్కడ చికెన్, మటన్, చేపల విక్రయం జరిగింది అధికారులు ఎక్కడా కూడ ఎందుకు చర్యలు తీసుకోలేదని వైస్‌చైర్మన్ మహ్మద్‌గౌస్ మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో ఎక్కడబడితే అక్కడ కుక్కల బెడద అధికంగా వుందని రాత్రి పూట ఒంటరిగా కాలనీల్లో తిరగలేని పరిస్థితి వుందని, 20 నుండి 30 కుక్కలు గుంపుగా ఏర్పడి ఏకదాటిగా ద్విచక్రవాహనాలు, పాదాచారులపై దాడి చేస్తున్నాయని, చిన్న పిల్లలపై దాడి చేస్తే ప్రాణాపాయ స్థితి ఏర్పడే అవకాశం వుందని మున్సిపల్ అధికారులు కుక్కలు తరలించాలని కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. జైహింద్ ఆర్చి వద్ద వున్న వంకలోనే చెత్తాచెదారం వేస్తున్నారని, శానిటేషన్ సమస్య తలెత్తకుండ చూడాలని కౌన్సిలర్ చలపతి కోరారు. పైపులైన్ లీకేజీల వద్ద పెద్ద పెద్ద గుంతలుగా వుండడం వాటిని పూడ్చకపో వడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రమాదాల బారినపడే అవకాశం వుందని,వెంటనే సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, డీఈలు నాగభూషణంరెడ్డి, రాజునాయక్, చలపతి, ఏఈలు రాజశేఖర్‌రెడ్డి, కృపాకర్, ఆర్ఓ అస్లాంబాష, శానిటేషన్ ఇన్సిపెక్టర్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కల్లూరు : జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.బి.రామ గిడ్డయ్య కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దిన్నదేవరపాడు గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుచున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్లకు హాజరయ్యారు. ఈ ప్రోగ్రాం నందు వచ్చిన పేషంట్లందరికీ వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.మందులు అన్ని ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరికి కూడా వైద్య సేవ లు అందించాలని ఆశ ఇంటింటికి వెళ్లి గ్రామంలో ఉన్న పేషెంట్లను తీసుకురావాలని క్యాంపునకు హాజరు పరిచి వారికి వైద్య సేవలు అందించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. వచ్చిన పేషంట్లందరికీ అవసరమైన ఉన్నత ప్రమాణాలు కలిగిన పెద్ద హాస్పిటల్స్ రెఫర్ చేయాలని రెఫర్ చేసి వారి ఆరోగ్య పరిస్థితిలను గమనిస్తూ ఉండాలని ఆశ ఏఎన్ఎం ఎమ్మెల్యే హెచ్ పి లకు సూచించారు వచ్చిన వారికి ఫోల్డర్స్ బ్యాగ్స్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.రామగిడ్డయ్య ఆధ్వర్యంలో అందజేశారు. వైద్యాధికారులు ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని అవసరమైన ప్రజలందరికీ కూడా పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేయాలని గ్రామంలో దిబ్బలను ఎత్తించాలని మురికి కాలువలను శుభ్రపరిమించాలని శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని పంచాయతీ వారితో కలిసి వాటర్ ట్యాంకులను శుభ్రపరిపించి క్లోరినేషన్ చేయించాలని ఆశ ఏఎన్ఎం ఎమ్మెల్యే హెచ్ పి లు పంచాయితీ వారితో కలిసి పని చేయాలన్నారు. గ్రామంలో ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని డెంగు మలేరియా చికెన్ గునియా ఫైలేరియా దోమలు ప్రబలకుండా చూసుకోవాలని పరిసరాల ప్రాముఖ్యత గురించి అవగాహన నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది, ఎమ్మెల్యే హెచ్.పీలు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు ఎస్సై బదిలీ ఆపాలి

విశాలాంధ్ర - కోడుమూరు : కోడుమూరు ఎస్సై ఎపి శ్రీనివాసులును బదిలీ చేయరాదని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.మంగళవారం పట్టణంలోని స్థానిక కోట్ల సర్కిల్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి బి.రాజు అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. రాస్తా రోకో లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి బజ్జీల వీరన్నలు పాల్గొని మాట్లాడుతూ కోడుమూరుకు గత ఎనిమిది నెలలు క్రింద వచ్చిన ఎస్సై శ్రీనివాసులు ఎన్నో సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు ఎప్పుడు ఆపద వచ్చినా వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. అలాంటి మంచి ఎస్సైని ఎనిమిది నెలలో ఎలా బదిలీ చేస్తారని వారు ప్రశ్నించారు. నీతి నిజాయితీగా పనిచేస్తూ,ఎవరి దగ్గర లంచం తీసుకోకుండా ప్రజలకు రక్షణగా ఉన్నారని వారంతా అభినందించారు. చట్టం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందనే దిశగా ఆయన ఇక్కడ పని చేశారని పేర్కొన్నారు. నిజాయితీ గల ఎస్సైని పోలీస్ శాఖ ఉన్నతాధికారులు బదిలీ చేయడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎస్సై బదిలీని ఉపసంహరణ చేసుకోవాలని,లేని పక్షంలో తాము పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఐ శ్రీనివాసులు ఏ రాజకీయ పార్టీలకు తలవంచలేదని, అసాంఘిక కార్యాలపాలు,అల్లరి మూకలపై గ్రామ ప్రజలు అర్ధరాత్రి సమాచారమిచ్చినా,అక్కడికి వెళ్లి అక్కడ సమస్యలన్ని పరిష్కారం చేశారని, మంచి ఎస్సైని మేము వదులుకోలేమని,మరో మూడేళ్ల పాటు శ్రీనివాసులుకు ఎస్సై పోస్టింగ్ ఇక్కడే కొనసాగించాలన్నారు.కోడుమూరు ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఈ విషయంలో ఏకమైతారని పై అధికారులు గుర్తించి,బదిలీని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కోడుమూరు సిఐ మన్సురుద్దీన్ సమస్యను పరిష్కరిస్తానని చెప్పడంతో రాస్తారోకో విరమించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మధు, ఏఐటీయూసీ నాయకులు బజారి,పెద్ద రాముడు,రమేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు లింగం బాలకృష్ణ,రైతు సంఘం నాయకులు గొల్ల రాజు,పెద్ద శివుడు,మద్దిలేటి,గొర్ల సంఘం నాయకులు శ్రీరాములు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రాముడు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ రవాణా దారులు అరెస్ట్

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : కర్ణాటక అక్రమ మద్యం రవాణా దారులపై దాడులు నిర్వహించి అక్రమమద్యాన్ని స్వాధీనం చేసుకుని,మోటార్ సైకిలను సీజ్ చేసి ఇద్దరూ నిందితులను రిమాండ్కు పంపినట్లు ఇస్వి స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఇస్వి పోలీస్ స్టేషన్ లో పట్టుబడిన అక్రమ మద్యాన్ని (ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ 1152 దాదాపు12 బాక్సులు ఈచ్ 90ఎంఎల్)మోటార్ సైకిళ్లను ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చూపారు.ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాలిలా ఉండగా పెద్దకడబూరు మండలం తారపురం గ్రామానికి చెందిన బోయకొండయ్య, ఆదోని పట్టణం అమరావతి నగర్ కాలనీకి చెందిన బలిజ రాఘవేంద్రలు రెండు మోటార్ సైకిల్ పై వేరువేరుగా కర్ణాటక అక్రమ మద్యాన్ని రవాణా చేస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు మంగళవారం ఆదోని స్వరూప రహదారిలో చిన్న హరివాణం తుంగభద్ర దిగు కాలువ వద్ద నిందితులపై దాడి చేసి విచారణ చేపట్టగా అక్రమ మద్యాన్ని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. అక్రమ మద్యాన్ని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి నిందితులను కోర్టులో హాజరపరచగా కోర్టు వారిని రిమాండ్కు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు,డీఎస్పీ శివ నారాయణస్వామి నేతృత్వంలో, తాలూకా సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కర్ణాటక అక్రమ మద్యం రవాణాపై గట్టిగా ఉంచడం జరుగుతుందని, అక్రమ మద్యం రవాణా చేపడుతూ పట్టుపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో సిబ్బంది నీలకంఠ,సుదర్శన్,రూరల్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు,పెద్ద తుంబలం కానిస్టేబుల్ సుధాకర్ పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల వార్డు పరిశీలన

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు మంగళవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మానసిక వికలాంగుల వార్డును తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు, ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతాము అని తెలియజేశారు. అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు, అవగాహన సదస్సును నిర్వహించడమైనది, ఈ సదస్సులో కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు మహిళలకు, పిల్లలకు మరియు మానసిక వికలాంగులకు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యుడు డా. నాగేశ్వర రావు, జిల్లా మేనేజరు, వైద్య సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొనారు.

జడ్పీ హైస్కూల్ నిర్మాణానికి రెండు ఎకరాల భూమి దానం

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని వందవాగాలిలో 8వ తరగతి వరకు మాత్రమే పాఠశాలలు నడుస్తున్నాయి. హైస్కూల్ లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులు కోసం హొళగుంద, ఆదోని, హెబ్బటం ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి ఉంటుంది. అయితే సరైన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు చదువును మధ్యలోనే మానేస్తున్నారు .విద్యార్థుల తల్లిదండ్రులు,హెడ్మాస్టర్ శేషాద్రి గ్రామ పెద్దలు అందరూ కలిసి సంతేకూర్ కు చెందిన నాగలీకర శివన్న కుటుంబ సభ్యుడు నాగలీకర విజయ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రజల విన్నపానికి స్పందించిన స్థలదాత నాగలికర విజయకుమార్ రెండు ఎకరాల భూమిని ఉచితంగా జడ్పీ హైస్కూల్ నిర్మాణానికి దానం చేసినట్లు హెడ్మాస్టర్ శేషాద్రి సింగల్ విండో అధ్యక్షుడు మల్లికార్జున మంగళవారం తెలిపారు .స్థలదాత నాగలీకర విజయకుమార్, నాగలికర శివను సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున గ్రామ పెద్దలు మేలిగిరి, జయన్న, నాగప్ప, విద్యా కమిటీ చైర్మన్ భీమ లింగ, సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి,అనిల్ కుమార్,రామ,హెడ్మాస్టర్‌శేషాద్రి, ఉపాధ్యాయులు ఈరన్న శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు విద్యాభివృద్ధికి కృషిచేసిన స్థలదాత నాగలికార విజయకుమార్ మేలును మరవలేమని కొనియాడారు. గ్రామ ప్రజలు స్థలదాత కుటుంబానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గ్రామాభివృద్ధికి విద్యాభివృద్ధికి సహకరించిన స్థలదాత విజయకుమార్ శివాకు అభినందించారు.భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల కోసం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

మహాత్మాగాంధీ శాంతియుత విధానం ప్రపంచ దేశాలకు ఆదర్శం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రపంచంలోని చాలా దేశాల్లో హింసాత్మక పద్ధతుల్లో దేశానికి స్వాతంత్రం సాధించుకున్న సందర్భాలు ఉన్నాయని,కానీ అందుకు భిన్నంగా జాతిపిత మహాత్మా గాంధీ శాంతియుత పద్ధతుల్లో మన దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారనిగ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ చెప్పారు.మంగళవారం బుధవారం పేటలోని దళితవాడలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అన్నిటికంటే మించినది స్వేచ్ఛాయుత వాతావరణం లో జీవించడం అని, అది మన దేశంలో మహాత్మా గాంధీ వల్లే సాధ్యపడిందని కొనియాడారు.స్వాతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ వినియోగించిన సత్యాగ్రహం అనే ఆయుధం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని వివరించారు. ఇందుకోసం మహాత్మా గాంధీ జీవిత చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకొనేలా కృషి చేయాలన్నారు. మహాత్మా గాంధీ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చూపిన మార్గాలు మన హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని చెప్పారు.ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 31, జనవరి 2024

బన్నూర్ గిరిజన చెంచు కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

▶▶ఐటిడిఏ అధికారులకు గిరిజన సమస్యలు పట్టవా

▶▶గిరిజనుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే పోరాటమే

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : మండల కేంద్రంలోని 80బన్నూర్ గ్రామంలో గత 50సంవత్సరాలనుండి నివసిస్తున్న 40 గిరిజన ,చెంచు పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలని,వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా నాయకులు రమేష్ బాబు అన్నారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో స్థలాలు చూపకపోతే తాసిల్దార్ కార్యాలయం ముందే గుడిసెలు వేసుకొని జీవిస్తామని వారు హెచ్చరించారు. 50 సంవత్సరాల క్రితం ఒక కుటుంబానికి సెంటు భూమి ఇచ్చిన అధికారులు ఇంతవరకు వారి సమస్యలపై స్పందించలేదన్నారు. గిరిజనుల కుటుంబాలు పెరిగిపోయాయని వారికి స్థలాలు సరిపోవడం లేదన్నారు. ఐటిడి ఏ పరిధిలో ఉన్న వీరి పై అధికారులు ఎందుకు దృష్టి కేంద్రీకరించ లేదని గిరిజనుల అభివృద్ధిని ఆకాంక్షించాలని ప్రభుత్వాలు చెబుతున్న అధికారులు వాటిని విస్మరిస్తున్నారని వారు అన్నారు. జూపాడు బంగ్లా కేంద్రం లో కుటుంబానికి మూడు సెంట్లు ఇంటి స్థలం, ఐదు ఎకరాల పొలం తక్షణమే వారికి ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని వారు అన్నారు. అదేవిధంగా పారుమంచాల మజార గ్రామమైన కొత్త సిద్దేశ్వరం గ్రామ గిరిజనులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి పక్క గృహాల నిర్మించాలన్నారు.లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు నరసింహ, గిరిజన సంఘం నాయకులు పుల్లయ్య, నరసింహ, వెంకటేశ్వర్లు గిరిజనులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా వచ్చిందని సర్పంచ్లు లక్ష్మిదేవి,వైసీపి నాయకులు రాధికలు తెలిపారు. మంగళవారం మండలం లోని శెట్టివీడు పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఫేస్ - 2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జనరల్ సర్జన్ నాయబ్‌రసూల్, ఎముకలు,కీళ్ళ వ్యాధి నిపుణులు అభిరాజ్,స్థానిక వైద్యులు సుల్తాన కంటి వైద్య సహాయకురాలు సౌజన్యలు ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి ముందులను ఉచితంగా పంపిణీ చేసారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్వప్న,ఎంపిహెచ్ఈఓ వెంకటేశ్వర్లు,వైద్య, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న భుహక్కు సురక్ష కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని 9 గ్రామాల్లో జరుగుతున్న జగనన్న భుహక్కురక్ష కార్యక్రమాన్ని గడువులోపు పూర్తి చేయాలని ల్యాండ్ అండ్ సర్వే డివిజనల్ ఇన్స్పెక్టర్ వేణు సూర్య గ్రామ సర్వేయర్లకు ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రామ సర్వేయర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న భూ హక్కు ,భూసురక్ష కార్యక్రమం గ్రామాల్లో పూర్తిగా అయిందని మార్లమడికి, గజ్జహళ్లిలో పూర్తి చేయాలని అన్నారు .9 గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తే రైతులకు ఎల్ పి ఎస్ నెంబర్ తో కూడిన హక్కు పత్రాలు త్వరలో మంజూరు అవుతాయన్నారు. రీ సర్వే చేయడం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండడమే కాక భూముల భద్రతకు ఢోకా ఉండదన్నారు .గ్రామ సర్వేయర్లు చురుకుగా పనిచేయాలని ఎలాంటి అలసత్వం వహించవద్దని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర - గోనెగండ్ల : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రవళి, డాక్టర్ జగదీష్ లు అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారు జగనన్న ఆరోగ్య శిబిరాలను సందర్శించి వైద్య సేవలను పొందాలని, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.25 లక్షల వరకు ఖర్చుయ్యే ఏవ్యాధులకైన ఉచితంగా చికిత్సలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల, రాజమ్మ,అశ కార్యకర్తలు మాబ్బీ,మైమునా,సుకన్య, లక్ష్మి, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - పత్తికొండ : జాతిపిత మహాత్మా గాంధీ 76 వ వర్ధంతి వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శాంతి టాలెంట్ హై స్కూల్ లో గాంధీజీ చిత్రపటానికి ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, డాక్టర్ లక్ష్మణ స్వామి లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాలుగు స్తంభాల కూడలి దగ్గర గాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్మోహన్ గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని, ఉత్తమ అవార్డులు పొందిన డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అర్బన్ సీఐ మురళీమోహన్ ల ను ఘనంగా సన్మానించి, చారిటబుల్ ట్రస్ట్ డైరీలను అందజేశారు.

పివిసి నీటి వాల్ ఏర్పాటు

విశాలాంధ్ర - గోనెగండ్ల : మండల కేంద్రమైన గోనెగండ్ల లో త్రాగునీరు పైప్ లైన్ లీక్లు,ఇనపవాల్ తుప్పు పట్టడంతో మరియు లీక్లు కావడంతో సర్పంచ్ జి హైమవతి గుర్తించి తుప్పు పట్టిన ఇనపవాల్ తొలగించి పివిపి వాల్ ఏర్పాటు చేశారు.గ్రామంలో త్రాగు నీరు వృధా కాకుండా నీటి సమస్య తీరుతుంది ఉద్దేశంతో నే వాల్ పివిపి వాల్ ఏర్పాటు చేశారు .కార్యక్రమంలో అడ్వకేట్లు, చంద్రశేఖర,వెంకటేశ్వర్లు, ఎన్ వి బాబు నాయుడు, కార్యదర్శి సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ దేశానికి చేసిన కృషి మరువలేనిది

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : జాతీయ పితామహుడు, స్వాతంత్ర సమర యోధులు మహాత్మా గాంధీ 76వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం నెహ్రూ పార్క్ లోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని దర్శించి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంటప్ప,పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు దిలీప్ దోక మాట్లాడుతూ భారతదేశ ప్రజలు తెల్లదొరల చేతిలో నలిగి పోతా ఉంటే ఎలాగైనా దేశానికి స్వాతంత్రం అవసరమని అహింస మార్గంలో బ్రిటిష్ దొరలకు ఎదురొడ్డి పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్రం వచ్చే విధంగా మహాత్మా గాంధి కృషి చేశారన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే ఎందరో మహనీయుల ప్రాణ త్యాగ ఫలితమే నంటూ భావోద్వేగానికి గురయ్యారు. నేటి యువత మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమారుతిరావు,యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, శ్రీనిత్, జయరాం,మాణిక్యరాజు, రామన్న యాదవ్,లక్ష్మన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణం లోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్ ఎన్ శివకుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కంబయ్య, వెంకటయ్య మరియు విద్యార్థులతో పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - కొత్తపల్లి : రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గిత్త జయ సూర్య తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రమఠం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమం మండల టిడిపి కన్వీనర్ నారపురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో గురించి ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇష్ట రాజ్యాంగ పాలన కొనసాగించడం జరిగింది అన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధికి సాధ్యం అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి అన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రతి ఒక్కరూ అభివృద్ధి బాటలో ఉంటారు అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి హాయంలోనే అభివృద్ధి చెందిందని ప్రస్తుతం ఎక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదు కానీ తెలిపారు. కార్యక్రమంలో ,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్ ,పరమేశ్వర రెడ్డి,శీలం లింగన్న,వెంకట స్వామి,చెంద్రశేఖర్ రెడ్డి,జెహురుళ్ళ ,వెంకట రెడ్డి,బుచ్చిరెడ్డి,శివారెడ్డి, రాజు,రమణారెడ్డి,రామకృష్ణ రెడ్డి,మాదుగుల శేఖర్,మారేన్న,జనాలగూడెం సుధాకర్ ,వెంకటేష్ ,సుబ్బయ్య గౌడ్,చంద్ర గౌడ్,రాధాకృష్ణ రెడ్డి,శరీఫ్ బాష,పలుచాని మహేశ్వర రెడ్డి,పురుషోత్తం రెడ్డి, జమీల్,రసూల్,షమీర్, జావీద్,పాలబాబు, మాబాష తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత న్యాయం

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

ఆలూరు వైయస్సార్సీపీ సమన్వయకర్త భూసేని విరుపాక్షి

విశాలాంధ్ర - ఆలూరు : వైయస్సార్సీపీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమని ఆలూరు వైయస్సార్సీపీ సమన్వయకర్త జడ్పిటిసి భూసేని విరుపాక్షి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోనే చిప్పగిరి మండల కేంద్రంలో వైయస్సార్సీపి మండల స్థాయి కార్యకర్తల, నాయకుల సమావేశాన్ని వైయస్సార్సీపీ మండల కన్వీనర్ మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలూరు వైయస్సార్సీపీ సమన్వయకర్త భూసేని విరుపాక్షి పాల్గొన్నారు. ముందుగా మండల నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి శాలువా పూలమాలతో విరుపాక్షిని సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో విరుపాక్షి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని, చిప్పగిరి జెడ్పిటిసిగా గెలుపొందిన నాకు ఆలూరు నియోజకవర్గం వైయస్సార్సీపీ సమన్వయకర్తగా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని, నేను ఏ రోజు పార్టీలో పదవులు ఆశించలేదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికే సాధ్యమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు ఏ విధంగా ఐక్యంగా పనిచేయాలో నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అందరి సహకారం, సమన్వయంతో గ్రామాలు అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఆలూరు నియోజకవర్గంలో మూడోసారి వైయస్సార్సీపి జెండా ఎగరవేసి జగన్ కు గిఫ్ట్ గా ఇవ్వాలని ఆయన కోరారు. దేగులుపాడు గ్రామంలో రెతు నాగిరెడ్డికి చెందిన పశుగ్రాసం వాము దొడ్డి దగ్ధమైనందుకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా పది వేలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ మల్లికార్జున్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్: కల్లూరు అర్బన్ 31 వ వార్డు నాయి బ్రాహ్మణ కాలనీ(షరీన్ నగర్) నందు పాణ్యం మాజీ శాసనసభ్యురాలు, పాణ్యం టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి టిడిపి,జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి బాబుబిషూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను, పంచి, తెలుగుదేశం,జనసేన అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా నాయకుల పైన ఇప్పుడే విసుగు వచ్చి పోయిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రావాలని ప్రజలు స్వచ్ఛందంగా కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,టీడీపీ అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,మాజీ ఎంపీపీ వాకటి మాధవి,మాదేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,వార్డ్ ఇంచార్జి శైలజ యాదవ్,ఆధం,మల్లికార్జున్, రామకృష్ణ,ముత్యాల కృష్ణన్న,మహిళలు సువర్ణ,రేణుక వార్డ్ నాయకులు 29,30,31 వార్డ్ ల జనసేనా నాయకులు,షబ్బీర్,తిరుమలేశ్ సునీల్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యన్ వి రామకృష్ణ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,అర్బన్ నాయకులు కురువ కురువ ధనుంజయ,జిల్లా కార్యదర్శి కేతురు మదు,చిన్న బీచు పల్లి, వంగాల జనార్ధన్ రెడ్డి,కే శ్రీనివాసరావు,జయన్న,చంద్ర మౌళిశ్వర్ రెడ్డి,జగదీష్ రెడ్డి,వీరేంద్ర కుమార్, రాఘవేంద్ర,టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొన్నారు

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-డోన్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు,ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి,వైసీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు అన్నారు. మంగళవారం డోన్ మండలము లక్ష్మంపల్లె గ్రామ ప్రజలకు డోన్ వైసీపీ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ ఒబులేష్ ఆధ్వర్యంలో జగనన్న బి పట్టాలు అర్హులైన 31 కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పార్టీల కతంగా ప్రభుత్వ పథకాల అందించడమే జగన్ లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో విఆర్ఓ సునీల్,నాయకులు రాజేష్,రామకృష్ణ,పెద్ద గురుస్వామి,పడిగా రామంజినెయులు,సుంకన్న, పాల్గొన్నారు.

బి.సి.అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

విశాలాంధ్ర - వెలుగోడు : బి.సి.లకు అన్ని విధాలుగా మేలుచేసే పార్టీ తెలుగుదేశం అని , జగనన్న బి.సి.లను మోసం చేసారని మాజీ ఎమ్మెల్యే , శ్రీశైలం ఇంచార్జి బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.వెలుగోడు పట్టణంలోని పాత బస్టాండ్ నందు మంగళవారం సాయంత్రం జయహో బి.సి.కార్యక్ర మం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే బుడ్డా నాయకులతో కలిసి రోఖియాబీ దర్గాను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని , కులవృత్తులకు సబ్సిడీపై పనిముట్లు , సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత టీడీపీ దే నన్నారు.ఈ కార్యక్రమంలో బి సి.నాయకులు శ్రీరాములు , ఎల్లాల కృష్ణుడు,అబ్దుల్ కలాం , రామానాయుడు , నాగశేఖర్ , నాగస్వామి పాల్గొన్నారు. పార్టీ మండలం లోని బి.సి.సంఘాల నాయకులు , పార్టీలోని బిసి నాయకులు , కార్యకర్తలు భారీగా తరలివచ్చారు

మంచి చేసిన వారిని గుర్తుంచుకోవాలి.. మరోసారి శిల్పాకుటుంబాన్ని ఆశీర్వదించాలి

శిల్పా సహకార బ్యాంక్ చైర్మన్ నాగిని రవిసింగారెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవాలని, మరోసారి శిల్పాకుటుంబాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సతీమణి,శిల్పా సహకార బ్యాంక్ చైర్మన్,శిల్పాచారిటీ చైర్మన్ నాగినిరవిసింగారెడ్డి కోరారు. మంగళవారం 36వ వార్డులో వైఎస్సార్ ఆసరా 4వ విడత స్వయంసహాయకబృందాలకు రుణమాఫీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, నంద్యాల పట్టణంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి భాస్కరెడ్డి, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

దేవాలయంలో శివ స్వాములు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో అంబ సిద్దేశ్వర స్వామి ఆలయంలో శివ స్వాములకు పది సంవత్సరాల నుంచి బిచ్చ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ పూజారి మఠం మహేశ్వరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివ భక్తి బృందం శివరాత్రి రాబోతున్న వేళలో శివ భక్తులు కన్య స్వాములు శివ మాలాధారణ ధరిస్తారన్నారు. పది సంవత్సరాల నుండి నిత్యం శివ భక్తులకు భోజనం వసతులు బిక్ష, సాయంత్రం వేలలో అల్పాహారం స్వీకరిస్తారన్నారు. అంబా సిద్దేశ్వర ఆలయం 10 సంవత్సరాల నుండి తండోపతండాక శివభక్తులు బృందం అందరికీ భోజనం లభించే విధంగా తయారు చేస్తారన్నారు. శివ బృందానికి అతిథిగా వచ్చి వాళ్లకు బిక్ష, కానీ అల్పాహారం గాని ఒకరోజు ముందు వచ్చి చెప్పాలన్నారు. బిచ్చ, అల్పాహారానికిఎవరన్నా దాతలు ఉంటే అంబసిద్దేశ్వర ఆలయ కమిటీకి ముందే తెలియజేయాలన్నారు.

ఆళ్లగడ్డ శిల్పకళ భేష్... మంత్రి రోజా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ శిల్పగల భేష్ అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. పట్టణంలోని శ్రీ శారద శిల్పకళా మందిరంలో మంగళవారం సాయంత్రం పర్యాటక శాఖ మంత్రి ఆర్ కే రోజా , షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖ సలహా మండలి సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని లతో కలిసి శిల్పాలను పరిశీలించారు. శారద శిల్పకళా మందిరం వద్దకు మంత్రి రోజా చేరుకోగానే ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్ర చారి, కుమార్తె భువనేశ్వరి, సతీమణి సావిత్రమ్మలు బొకేలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శిల్పకళా మందిరంలోని శిల్పాలను ఆమె తిలకించారు.

అహొబిలేసుని దర్శించుకున్న మంత్రి రోజా

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహొబిలం లక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్ కే రోజా దర్శించుకుని పూజలు చేశారు. ముందుగా ఎగువ అహొబిలం చేరుకోగానే ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర జల వనరుల శాఖ సలహా మండలి సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని లతో కలిసి ఆలయంలో కొలువుదిరిన ప్రహ్లాద వరద స్వామి అమృతవల్లి అమ్మవారి లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ వారిని ఆశీర్వదించి నవ నరసింహుల చిత్రపటాలను అందజేశారు.

ఉమ్రా యాత్రికులతో కలిసి ప్రార్థన నిర్వహించిన భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణం నుండి 40 మంది ముస్లింలు ఉమ్రా యాత్రకు బయలుదేరారు. ఉమ్రా టూర్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ కొత్త మసీదు ఇమామ్ హాఫీజ్ నయుముల్లా ఆధ్వర్యంలో 40 మంది ఉమ్రా యాత్రకు బయలుదేరారు. పట్టణంలోని ఈద్గా వద్ద వారితో కలిసి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రార్థన నిర్వహించారు. వారి యాత్ర సజావుగా సాగాలని సంతోషంగా తిరిగి రావాలని వారి కుటుంబంతో పాటు ఆళ్లగడ్డ తాలూకా ప్రజలకు మొహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు ఉండాలని మన ప్రాంతమంతా సస్యశ్యామలంగా, సుఖ సంతోషాలతో, పాడి పంటలతోకళకళలాడాలని అక్కడ ప్రార్థనలు నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ కౌన్సిలర్ అబ్దుల్ సలాం, చింతకుంట్ల రాంశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

దేశానికి గాంధీ చేసిన సేవలు చిరస్మనీయం

విశాలాంధ్ర - బనగానపల్లె: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని టిడిపి నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి సీనయ్య ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.సీనయ్య మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన బ్రిటీష్ వారిని అహింస అనే మార్గంతో గడగడలాడించి వారి కబంధహస్తాల నుండి మన దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బింగు మల్ల సుబ్రహ్మణ్యం శెట్టి, భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి,మల్లేశ్వర్ రెడ్డి,దస్తగిరి, చంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే పాటించాలి

విశాలాంధ్ర - వెలుగోడు : జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా వెలుగోడు గాంధీనగర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి గాంధీనగర్ నవనిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి గాంధీ గారిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నవనిర్మాణ కమిటీ సభ్యులు రహంతుల్లా, భాస్కర్, మాజీ సర్పంచ్ కలాం,ముజీప్ జనార్ధన్,లక్ష్మీనారాయణ ఫయాజ్, వాజీద్ అలీ,ఇర్ఫాన్ బృందావన్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సత్యమేవ జయతే నినాదంతో నివాళులు అర్పించారు.

గాంధీజీ ఆశయాలను నెరవేరుస్తాం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశా అభివృద్ధి జరుగుతుందని అలాగే గాంధీజీ కలలుగన్న ఆశయాలను నెరవేరుస్తామని నంద్యాల జడ్పీటీసీ సభ్యులు భీమవరం గోకుల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీజీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక గాంధీ చౌక్ నందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశము అభివృద్ధి చెందుతుందని ఆనాడు మహాత్మా గాంధీ దేశ ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రోద్యమంలో ప్రధానమైన పాత్ర వహించి నాడు ప్రజలందరిని ఒక తాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సాధించడం జరిగిందన్నారు. ఆయన చేసిన త్యాగాలను ఆశయాలను మరువలేమని ప్రతి ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడిచి ప్రపంచ శాంతికి పాటు పడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గౌండా లాలాను పరామర్శించిన మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణం ఈద్గానగర్ కు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త గౌండా లాలా ను మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పరామర్శించారు. లాలా ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న బిసి రాజారెడ్డి మంగళవారం ఇంటి వద్దకు వెళ్లి గౌండా లాలా ను పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు , నియోజవర్గం అధ్యక్షుడు రాయలసీమ సలం, ఉప సర్పంచ్ బురానుద్దీన్ ,అత్తర్ కలాం, వెల్కమ్ అల్తాఫ్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.